1 BILLION RISING 14 FEBRUARY 2013 SANNIHITA

# SANNIHITA

**CENTER FOR WOMEN & GIRL CHILDREN SOCIETY**
**(Regd. No. 1653/2000 FEB)**

## స్త్రీలపై హింసా చట్రం పితృస్వామ్యవ్యవస్థ యొక్క అధర్మ చట్రం

సామాజిక సాంస్కృతిక
రాజకీయ పరిస్థితులపై
ఆధారపపడిన భారతదేశ
నిర్మాణం

స్కూల్లో టీచర్లే.... కీచకులైతే
నైతిక విలువల ధ్వంసం
భవిష్యత్తు విధ్వంసం.

అత్యాచారం ఇంటా బయటా
ఎక్కడైనా?

నీళ్లకైన కరువు వుంది కాని
నీలి చిత్రాలకు కొదువే లేదు!

నేటి ప్రపంచం విలువ
వస్తువులకే,
దొరుకుతుంది న్యాయం
కూడా కొనుక్కుంటే

స్త్రీలపై హింసకు
మూలం, అణచివేతవాదన
సంప్రదాయం, సాంస్కృతిక
విలువల భాధ్యతల భారం,
హక్కుల ప్రతిపాదన
అందనంత దూరం

కుటుంబంలో దగ్గరి
బంధువులే అనేక సార్లు
నింధితులైతే అమాయక
బాలికలకు వారే అభివృద్ధి
నిరోధకులు

అమ్మాయిలకు అర్థం
కాని వయస్సులో చెప్పుకోలేని
లైంగిక హింసలు

స్పందన లేని రాజ్యం
ఇస్తుందా స్త్రీలకు న్యాయం?

ధనమదం, మతోన్మాదం,
గుండాయిజం చేస్తాయి.
యువతను నిస్తేజం

వరకట్నం, లైంగిక
హింసకు ప్రవృత్తి చట్టం...
స్త్రీ హక్కు, అభిశ్చ దూరం
చట్టం

పుట్టుకే నిందితురాలైతే
అవమానపడే, పిండము స్త్రీ
ఇస్తుందా ప్రకృతి ప్రమాణం
న్యాయం!

స్త్రీల శరీరాలే మార్కెట్ వస్తువులై
ప్రత్యామ్నాయం లేని వినోదంలో
నారి శరీరమే పెట్టుబడి

కొంటే వచ్చేది సుఖం...
అదే సెక్స్‌టూరిజం



హింసను ఆపేద్దాం!

మౌనాన్ని ఛేదిద్దాం!

ఓ భారతమాతా!

లోకంలో స్వార్థం అధికమై
నేను సైతం అనేవాళ్ళు కరువైతే!
నా దేశం, నా ఊరు అనే వాళ్ళుకాక
నేనే, నాకే అనే వాళ్ళు ఎక్కువైతే!
చుక్క బొట్టు చిందించక
జాలి చూపించక..
పోతేపోని, చస్తే చావనీ...

అని చూసీ చూడనట్లుగా ప్రజలు పరుగులు పెడుతూవుంటే! రోడ్డు మీద దిక్కు లేకుండా, ఛిద్రమైన శరీరంతో, గాయమైన మనస్సుతో, ఓ నిర్భయా! నీవు ఏమాలోచించావు? దానిని మాటలలో నీవు పెట్టగలవా? వాటిని మేము, చెవులు లేని సమాజాన్నికి, దయలేని ప్రభుత్వాలకు, పురుషసామ్య ప్రపంచానికి అందించగలమా? మృత్యువుతో పోరాడి, ఓడి ఛస్తూ, మన దేశంలో ఎంతోమంది మనస్సులను నిద్రలేపి, మౌనంగా రోధించిన ఎన్నో అనుభవాలను మాకు గుర్తు చేసి వెళ్ళిపోయావా నేస్తమా!

వందవేల సంవత్సరాల నుంచీ కొనసాగుతున్న దాడులలో నలిగి, మట్టి కొట్టుకుపోయిన న్యాయం, ఎంతవేతికినా ఎక్కడా కనబడదు. వ్యవస్థ మూలాన్ని ప్రశ్నించకుండా నేరస్థులకు ఉరివేద్దామని, అంగాలను కత్తిరిద్దామని, నరికివేయాలని, రాళ్ళతో కొట్టాలనే దిశగా ఆలోచనలను మళ్ళించిన రాజ్యం, గొప్పగా పితృ స్వామ్య మూల విలువలను కాపాడుకుంటూనే వుంది. అమాయకమైన యువతను రంగుల వలయంలో, హంగుల వేషంతో, వారి బలహీనతలను సొమ్ము చేసుకుంటూ, సృజనాత్మకతను చంపేస్తూ, వారిని జీవచ్ఛవాలుగా చేసే కుట్రలో రాజ్యమా? గెలుపు నీదే! ఆధునికత, సాంకేతికత రెండూ అభివృద్ధి పట్టు కొమ్మలు సమాజాన్ని, యువతను, ముఖ్యంగా పురుషులను, ఎదుగుతున్న బాలురను మంచి వైపుకాక చెడు అంశాలకు మళ్లించడంలో రాజ్యం ప్రధాన పాత్రపోషిస్తుంది. ఇంటర్‌నెట్లు, సెల్ ఫోన్లు, సెక్స్‌వల్ సైట్లను వారికి విరివిగా అందించి, కుగ్రామాలకు కూడా సాంకేతిక అభివృద్ధి పేరుతో వారి ఆలోచనలపై దురాక్రమణ చేస్తూ రాజకీయ లబ్ధికోసం వారిని పక్కదారి పట్టిస్తూ వుంటే, రూపం లేని నిన్ను కనిపెట్టడం సామాన్యులకు సాధ్యమా! కోటి కొవ్వొత్తుల కాంతులతో ఉద్యమాలను చేపట్టిన సమాజంలో నిజమైన వెలుగు కనిపించదెందుకో? అభివృద్ధికి అర్థం అనంతమైన హింసా, ప్రతిహింసే అని నీవు నేర్పుతున్న విలువలు విచక్షణతో అర్థం చేసుకోగలరా మా లాంటి సామాన్యులు? స్త్రీలంటే వినోద వస్తువు కాదని ఒక విలువైన జీవితమని సమాజాన్నికి ఎంతో అవసరమని యువకులు అర్థం చేసుకోవాలి.

ఉరి శిక్ష వేయడం వలన ఊరు మారుతుంది అనుకోవటం పొరపాటే జీవితఖైదు వేయడం వలన జీవితాలు మారుతాయి అనుకోవటం ఒక భ్రమ. వ్యక్తి విలువలు, సమాజ విలువలు, కుటుంబ విలువలలో ఒక క్రమబద్ధమైన మార్పు రావాలి. అప్పుడే ప్రజాస్వామిక విలువలతో స్త్రీలు శాంతియుత జీవనం సాగించగలరు.

**SANNIHITA**

**CENTER FOR WOMEN & GIRL CHILDREN SOCIETY (Regd. No. 1653/2000 FEB) E-mail : sannihitaindia@yahoo.com**